# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in








సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 146 | పేజీలు : 08 | బుధవారం | 03-06-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## తెలంగాణలో... చిచ్చుపెట్టొద్దు

**పవన్‌పై అద్దంకి దయాకర్ ఫైర్**

- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజే సభ ఎందుకని ప్రశ్న
- రాష్ట్రంలో చిచ్చు పెట్టేందుకే పవన్ ప్రయత్నిస్తున్నారని దయాకర్ విమర్శ
- పవన్ కల్యాణ్ వెనుక బీజేపీ ఉందని ఆరోపణ
- తెలంగాణ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని పవన్‌కు హితవు
- జనసేన కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించారని వెల్లడి

2



**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్?పై తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యక్రమం నిర్వహించాలన్న నిర్ణయంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్య ద్వారా తెలంగాణ, ఆంధ్ర ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలకు అత్యంత పవిత్రమైన రోజున సభ పెట్టడం ద్వారా పవన్ కల్యాణ్ ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని నిలదీశారు. తెలంగాణ ప్రశాంతంగా ఉండటం పవన్‌కు ఇష్టం లేదా అని ఆయన ప్రశ్నించారు. జనసేన తలపెట్టిన కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించిన విషయాన్ని కూడా ఆయన గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన తర్వాత తెలంగాణను లక్ష్యంగా చేసుకునే బీజేపీ వ్యూహంలో భాగంగానే పవన్ ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పవన్

## సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం

- తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నాం : సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం
- తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నామని వెల్లడి
- పేదలను అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేయాలని నిర్ణయించామన్న సీఎం

2



**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ కోటి రత్నాలవీణ అన్న రేవంత్? రెడ్డి, పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది అన్న కాళోజీ మాటలను గుర్తు చేశారు. కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర హితం కోసం శ్రమిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్, సోనియా గాంధీకి ధన్యవాదాలు తెలిపారు.రెండింటికీ సమ ప్రాధాన్యం : సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళు_న్నామని స్పష్టం చేశారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.రైతులను రుణవిముక్తి



## హైదరాబాద్ పోక్సో కేసు

**నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధించిన కోర్టు**

- మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో ం 70 ఏళ్ల వృద్ధుడికి శిక్ష
- 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించిన హైదరాబాద్ ప్రత్యేక కోర్టు
- పోక్సో చట్టం కింద దోషిగా తేల్చిన న్యాయస్థానం
- రూ.5,000 జరిమానా విధిస్తూ కీలక తీర్పు

2



## రాజకీయపరంగా వ్యతిరేకిస్తాం

- పవన్ కల్యాణ్ పై మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- నటుడిగా పవన్ ను ఇష్టపడతామన్న మహేష్ గౌడ్
- రాజకీయపరంగా వ్యతిరేకిస్తామని వెల్లడి
- పవన్ ను తెర వెనుక నుండి ఎవరో వ్యక్తులు నడిపిస్తున్నారని వ్యాఖ్య

2

## ఆంధ్రాలోనే అయ్యే దిక్కులేదు ఇక తెలంగాణలో అవుతానా?

- నాకు ఆంధ్రాలోనే ముఖ్యమంత్రి అయ్యే దిక్కులేదు... ఇక తెలంగాణలో అవుతానా?: పవన్ కల్యాణ్
- హైదరాబాదులో పవన్ ప్రెస్ మీట్ తాను రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించడంలేదని స్పష్టీకరణ
- కొందరు కావాలనే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆగ్రహం
- బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ఉద్ఘాటన

2



## ఓట్ల గల్లంతుపై మీడియా దృష్టి పెట్టాలి

- అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న మల్లు భట్టి
- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రత్యర్థులే లేరని వ్యాఖ్య
- బీజేపీ రైతు వ్యతిరేక పార్టీ అని విమర్శ

2



## తెలంగాణలో అమల్లోకి వచ్చిన అడ్వకేట్ల పరిరక్షణ చట్టం-2026



- అమల్లోకి తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టం
- మంగళవారం నుంచి అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- వృత్తిపరమైన విధుల్లో న్యాయవాదులకు రక్షణ కల్పించడమే లక్ష్యం
- న్యాయవాది మొయిజుద్దీన్ హత్య జరిగిన కొద్ది రోజులకే చట్టం అమలు

2

**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**


తెలంగాణలో న్యాయవాదుల భద్రతకు భరోసా కల్పిస్తూ రూపొందించిన 'అడ్వకేట్ల పరిరక్షణ చట్టం-2026' మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తూ అధికారికంగా నోటిఫై చేసింది. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ జీఓ నెం.41ను జారీ చేసింది.వృత్తిపరమైన విధుల్లో ఉన్న న్యాయవాదులపై దాడులు, వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో వారి రక్షణ కోసం

## లాటరైట్‌కు 'సేవింగ్ క్లాజ్' ఇవ్వండి

**కిషన్ రెడ్డికి చంద్రబాబు లేఖ**

- లాటరైట్ వర్గీకరణ మార్పుపై కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ
- కొత్త నిబంధనలతో ఏపీలో 402 గనుల లీజుల ప్రక్రియ నిలిపివేత
- పాత దరఖాస్తులకు 'సేవింగ్ క్లాజ్' కింద రెండేళ్ల వెసులుబాటుకు విజ్ఞప్తి
- పరిశ్రమలకు ముడిసరుకు, ఉపాధి నిలబెట్టాలని లేఖలో స్పష్టీకరణ

2



**హైదరాబాద్ పల్స్,అమరావతి**

లాటరైట్ ఖనిజం వర్గీకరణలో కేంద్ర ప్రభుత్వం చేసిన మార్పుల వల్ల రాష్ట్రంలో తలెత్తిన ఇబ్బందులను వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర గనుల శాఖామంత్రి కిషన్ రెడ్డికి మంగళవారం లేఖ రాశారు. పెండింగ్‌లో ఉన్న గనుల లీజు దరఖాస్తుల విషయంలో వెసులుబాటు కల్పించాలని ఆయన కోరారు.లాటరైట్‌లో అల్యూమినియం

## తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు

- పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు: మంత్రి పొన్నం ప్రభాకర్
- పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్
- రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన పవన్ సభ పెట్టడంపై ఆగ్రహం
- ఆవిర్భావ దినోత్సవాన పవన్ సభకు అనుమతి నిరాకరించిన పోలీసులు
- పవన్ ఒక పెయిడ్ ఆర్టిస్ట్ అంటూ పొన్నం తీవ్ర విమర్శలు

2





## "ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి"..

2

**ధర్నాకు అనుమతి నిరాకరణపై మమతా బెనర్జీ ఫైర్!**

- కోల్‌కతాలో ధర్నాకు పిలుపునిచ్చిన మమతా బెనర్జీ
- ధర్నాకు అనుమతి నిరాకరించిన పోలీసులు
- అనుమతి ఇవ్వకపోయినా ధర్నా నిర్వహిస్తామన్న మమత

# హైదరాబాద్ పోక్సో కేసు

మొదటి పేజీరువాయి

హైదరాబాద్ నగరంలోని చాంద్రాయణగుట్ట పరిధిలో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో 70 ఏళ్ల వృద్ధుడికి ప్రత్యేక కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. పోక్సో చట్టం కింద దాఖలైన ఈ కేసులో హైదరాబాద్ ప్రత్యేక న్యాయస్థానం మంగళవారం ఈ కీలక తీర్పును వెలువరించింది.2023లో చాంద్రాయణగుట్ట ప్రాంతానికి చెందిన మహమ్మద్ జమీరుద్దీన్ (70) అనే వ్యక్తి మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అరెస్ట్ చేసి, అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు.ఈ కేసుకు సంబంధించిన విచారణను ప్రత్యేక పోక్సో కోర్టు నిర్వహించింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడు జమీరుద్దీన్‌ను దోషిగా నిర్ధారించింది. అతనికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది.

### రాజకీయపరంగా
# వ్యతిరేకిస్తాం

మొదటి పేజీరువాయి

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. పవన్ కల్యాణ్‌పై తనకు ఉన్న వ్యక్తిగత అభిమానానికి, రాజకీయాలకు మధ్య స్పష్టమైన తేడా ఉందని ఆయన పేర్కొన్నారు.పవన్ కల్యాణ్‌ను ఒక నటుడిగా తామంతా ఇష్టపడతామని, అయితే రాజకీయ పరంగా మాత్రం ఆయనను తీవ్రంగా వ్యతిరేకిస్తామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. "పవన్ కల్యాణ్ ఆంధ్ర మూలాలు ఉన్న నాయకుడు. నటుడిగా ఆయనపై మాకు గౌరవం ఉంది, కానీ రాజకీయంగా మేము ఆయనతో విభేదిస్తాం" అని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్‌లో ఉపముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ.. ఆయనను తెరవెనుక నుంచి ఎవరో వేరే వ్యక్తులు నడిపిస్తున్నారని ఆరోపించారు.

# తెలంగాణలో చిచ్చుపెట్టొద్దు

మొదటి పేజీరువాయి

కల్యాణ్ బీజేపీ, సనాతన ధర్మం కోసం పనిచేస్తున్నారని అన్నారు. ఆయనకు తెలంగాణపై మొదటి నుంచీ వ్యతిరేకత ఉందని విమర్శించారు. బీజేపీ విష కౌగిలిలో చిక్కుకోవద్దని పవన్‌కు హితవు పలికారు. నరనరాన తెలంగాణ వ్యతిరేకత నింపుకున్న వ్యక్తి ఇక్కడ రాజకీయం చేస్తామంటే ఊరుకుంటామా అన్నారు.రాష్ట్ర విభజన సమయంలో కూడా పవన్ కల్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. తెలుగు ప్రజల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. ఏపీలో పాలనపై దృష్టి పెట్టకుండా తెలంగాణ వ్యవహారాల్లో అనవసర జోక్యం చేసుకోవడం తగదని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున సభకు నిరాకరిస్తే, కనీసం ప్రెస్ మీట్‌కు అవకాశమివ్వాలని చెప్పడం విడ్డూరమని అన్నారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తుంటే బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

# తెలంగాణలో అమల్లోకి వచ్చిన అడ్వకేట్ల పరిరక్షణ చట్టం-2026

మొదటి పేజీరువాయి

ప్రభుత్వం ఈ ఏడాది మార్చిలో అసెంబ్లీలో 'తెలంగాణ అడ్వకేట్ల పరిరక్షణ బిల్లు-2026'ను ఆమోదించింది. గవర్నర్ ఆమోదం పొందిన ఈ చట్టం ఇప్పుడు అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం న్యాయవాదులకు పోలీస్ రక్షణ, తప్పుడు కేసుల నుంచి భద్రత, వేధింపులపై ఫిర్యాదుల కోసం ప్రత్యేక యంత్రాంగం, బెదిరింపుల నుంచి రక్షణ వంటివి కల్పిస్తారు.ఇటీవల హైకోర్టు న్యాయవాది ఖాజా మొయిజుద్దీన్ హైదరాబాద్‌లో దారుణ హత్యకు గురైన కొద్దిరోజులకే ఈ చట్టం అమలులోకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. మే 23న మసాబ్ ట్యాంక్‌లోని తన ఇంటి వద్ద మొయిజుద్దీన్‌ను ఒక కారుతో ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టడంతో ఆయన మరణించారు. ఈ కేసులో కాంగ్రెస్ నేత ముజాహిద్ ఆలం ఖాన్, అతని తండ్రి సహా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వక్ఫ్ ఆస్తుల వివాదమే ఈ హత్యకు కారణమని, రూ.15 లక్షల సుపారీ ఇచ్చి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది.ఈ చట్టం న్యాయవాదుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారు నిర్భయంగా విధులు నిర్వర్తించడానికి దోహదపడుతుందని శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు గతంలో తెలిపారు. కర్ణాటక, రాజస్థాన్ తర్వాత దేశంలో ఇలాంటి చట్టాన్ని తీసుకొచ్చిన మూడో రాష్ట్రం తెలంగాణ కావడం విశేషం.

### ఓట్ల గల్లంతుపై మీడియా
# దృష్టి పెట్టాలి

మొదటి పేజీరువాయి

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై మీడియా ప్రత్యేక దృష్టి పెట్టాలని, అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఈ 'ఎస్ఐఆర్ మ్యాపింగ్' అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ఆయన కోరారు. సచివాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై ఆయన కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అసలు ప్రత్యర్థులే లేరని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ తీరును తప్పుబడుతూ.. "భారతీయ జనతా పార్టీ పక్కా రైతు వ్యతిరేక పార్టీ" అని ఆయన దుయ్యబట్టారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వాలకు, పార్టీలకు ప్రత్యేకంగా ప్రచారం అవసరం లేదని.. తాము చేసిన పనులే మాట్లాడతాయని చెప్పారు. ఇప్పటికే జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా ఏంటో నిరూపించుకుందని ఆయన గుర్తుచేశారు. ఇదే క్రమంలో అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం త్వరలోనే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందని భట్టి విక్రమార్క వెల్లడించారు.

# పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద ఉద్రిక్తత..

మొదటి పేజీరువాయి

హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జనసేన పార్టీ తలపెట్టిన సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, పవన్ తన ఇంటి వద్ద ప్రెస్ మీట్ నిర్వహిస్తారని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇంటి వద్దకు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు చేరుకోవడంతో పోలీసులు భారీగా మోహరించి వారిని అడ్డుకున్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2న గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌లో తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ పేరిట ఓ కార్యక్రమం నిర్వహించాలని జనసేన పార్టీ నిర్ణయించింది. సుమారు 2,000 మందితో నిర్వహించే ఈ ఇండోర్ సమావేశానికి అనుమతి ఇవ్వాలని పోలీసులను కోరింది.అయితే, శాంతిభద్రతల సమస్యలు, ట్రాఫిక్ అంతరాయం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల వంటి కారణాలను చూపుతూ సైబరాబాద్ పోలీసులు ఈ సభకు అనుమతి నిరాకరించారు. పోలీసుల నిర్ణయాన్ని సవాలు చేస్తూ జనసేన పార్టీ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ కూడా చుక్కెదురైంది. మంగళవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం జనసేన పిటిషన్‌ను కొట్టివేసింది.దీంతో పవన్ కళ్యాణ్ తన నివాసం నుంచే సాయంత్రం 4:30 నుంచి 5:30 గంటల మధ్య మీడియా, పార్టీ నేతలతో మాట్లాడతానని ప్రకటించారు. ఈ సమాచారంతో కార్యకర్తలు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి తరలిరాగా, పోలీసులు వారిని నిలువరించారు. దీంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది.

# "ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి"..

మొదటి పేజీరువాయి

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కోల్‌కతాలో తాను చేపట్టబోయే ధర్నాను అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి అంటూ పోలీసులకు బహిరంగంగా సవాల్ విసిరారు.రాష్ట్రంలో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల తదనంతర హింసకు వ్యతిరేకంగా, అలాగే తన మేనల్లుడు, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడిని నిరసిస్తూ మమతా బెనర్జీ ఒక భారీ నిరసన ప్రదర్శనకు పిలుపునిచ్చారు. అయితే ఈ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో దీదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా మేము కచ్చితంగా ధర్నా నిర్వహించి తీరుతాం. మీ చేతనైతే నన్ను అరెస్ట్ చేసుకోండి" అని సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో మమతా బెనర్జీ స్పష్టం చేశారు.బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితులు మరింత దిగజారాయని, ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య బతుకుతున్నారని ఆమె ఆరోపించారు. పోలీసులు కావాలనే తమ టీఎంసీ పార్టీని బలహీనపరిచేందుకు, దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవలి ఎన్నికల తర్వాత తమ పార్టీకి చెందిన దాదాపు 12 మంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది మందిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆమె ఈ సందర్భంగా వెల్లడించారు. కొంతమంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడినా.. అది టీఎంసీని మరింత బలంగా పునర్నిర్మించడానికే ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు. కోల్‌కతాలో శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తే.. ఈ పోరాటాన్ని దేశ రాజధాని ఢిల్లీకి సైతం తీసుకెళ్లడానికి తాను సిద్ధంగా ఉన్నానని మమతా బెనర్జీ హెచ్చరించారు.

### ఆంధ్రాలోనే అయ్యే దిక్కులేదు
# ఇక తెలంగాణలో అవుతానా?

మొదటి పేజీరువాయి

"నాకు ఆంధ్రప్రదేశ్‌లోనే ముఖ్యమంత్రి అయ్యే దిక్కు లేదు, ఇక తెలంగాణలో ఎందుకు అవుతాను?" అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ తనపై వస్తున్న విమర్శలకు ఘాటుగా బదులిచ్చారు. తెలంగాణలో రాజకీయ లబ్ధి కోసమే తాను ప్రయత్నిస్తున్నానంటూ కొందరు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడుతూ, తనను, జనసేనను లక్ష్యంగా చేసుకుని కొందరు పనిగట్టుకుని ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు."భారత రాష్ట్ర సమితిని కేసీఆర్ గారు ఆంధ్రాలో ప్రారంభించినప్పుడు, నేను మనస్ఫూర్తిగా స్వాగతించాను. ఒక రాజకీయ పార్టీని దేశంలో ఎక్కడైనా పెట్టుకోవచ్చు. గుంటూరులో బీఆర్ఎస్ కార్యాలయం పెట్టి, జనసేనలో పనిచేసిన నాయకుడిని అధ్యక్షుడిగా నియమించినా నేను ఆహ్వానించాను. అలాంటప్పుడు, జనసేన తెలంగాణలో అడుగుపెట్టకూడదు అనడం ఎంతవరకు సబబు? మేమేమైనా తెలంగాణలో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవుతాడని అడుగుతున్నామా? ఆంధ్రాలోనే దిక్కులేని నాకు అక్కడ ఆశ ఎందుకు ఉంటుంది?నిజానికి వాళ్లకున్న భయమల్లా ఒక్కటే. జనసేన వస్తే ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తుందనే భయం. సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తుందనే భయం. కేవలం 2000 మందితో సభ పెట్టుకుంటామంటే కూడా పర్మిషన్ ఇవ్వకపోతే మేం ఏం చేయాలి? దుర్మార్గాలు చేయమంటారా? నేను అమిత్ షా గారి గురించి మాట్లాడితే, దానికి ప్రాంతీయత, కులం రంగులు పులిమి నన్ను అవమానిస్తారా? మీ ఇష్టానికి మీరు మాట్లాడితే, కనీసం బాధపడే హక్కు కూడా మాకు లేదా? మేం ఇంకా "బాంచన్ దొర, నీ కాళ్లు మొక్కుతా" అని బతకాలా? పీకలు కోసుకుంటాం కానీ అలాంటి భయంతో బతకలేం.తెలంగాణలో ఆంధ్ర కాంట్రాక్టర్లు, ఆంధ్రాలో తెలంగాణ కాంట్రాక్టర్లు బాగున్నారు. వాళ్ల వ్యాపారాలు, అధికారాలు అన్నీ బాగున్నాయి. మధ్యలో నాలాంటి వాడిని మాట్లాడనివ్వకుండా చేసి, ప్రజలను బేవకూఫ్‌లను చేస్తున్నారు. ఇది తెలంగాణ ప్రజలు గమనించాలి. నిజంగా నేను తెలంగాణకు రావొద్దని మీరు అనుకుంటే, అసెంబ్లీలో తీర్మానం పెట్టండి. పవన్ కళ్యాణ్ ఇక్కడ అడుగుపెట్టకూడదని తీర్మానం చేయండి. ఎలా చేస్తారో నేను కూడా చూస్తా.తెలంగాణ ఉద్యమంలో 1200 మందికి పైగా యువత ప్రాణాలు అర్పించారు. వాళ్లంటే నాకు ఎంతో గౌరవం. తెలంగాణ అంటే నాకు ప్రాణం. కానీ మీరు నా ప్రేమనే శంకిస్తున్నారు. అందుకే, ఇప్పటిదాకా తీసుకోని నిర్ణయం ఇప్పుడు తీసుకుంటున్నా. తెలంగాణలో జనసేన ఉంటుంది. మేం పోటీ చేస్తాం. నేనే స్వయంగా తిరుగుతా. ప్రతి సమస్యపై మాట్లాడుతాం. ప్రతి అన్యాయాన్ని ఎదుర్కొంటాం. తెలంగాణ భారతదేశంలో అంతర్భాగం అని మర్చిపోకండి. బెదిరిస్తే భయపడటానికి మేం సిద్ధంగా లేము. దశాబ్దాలుగా భరించాం, ఇక చరమగీతం పాడతాం. విచిత్రం ఏంటంటే, ఒకప్పుడు తెలంగాణను వ్యతిరేకించిన వాళ్లే ఈరోజు అక్కడ పదవుల్లో కూర్చున్నారు" అని ఘాటుగా విమర్శించారు.తెలంగాణ ఉద్యమం ఊపందుకోక ముందు నుంచే తనకు ఇక్కడి సంస్కృతి, పోరాట స్ఫూర్తి అంటే ఎంతో ఇష్టమని, దానిని తన సినిమాల్లోనూ చూపించానని గుర్తుచేశారు. కొందరు నాయకులు తనను భౌతికంగా అడ్డుకుంటామని, దాడులు చేస్తామని బెదిరిస్తున్నారని, అలాంటి బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని పవన్ హెచ్చరించారు. చావుకు సిద్ధపడే పార్టీ పెట్టానని అన్నారు.ప్రాంతీయ విద్వేషాలు దేశ సమగ్రతకు ఉగ్రవాదం కంటే ప్రమాదకరమని పవన్ ఆందోళన వ్యక్తం చేశారు. "ఉపాధి లేకపోతే, పరిశ్రమలు రాకపోతే దానికి ఆంధ్రోళ్లే కారణం అన్నట్టు మాట్లాడటం సరికాదు. నాయకుల మధ్య ఉండే విభేదాలను ప్రజలకు అంటించవద్దు" అని హితవు పలికారు.

# లాటరైట్‌కు 'సేవింగ్ క్లాజ్' ఇవ్వండి

మొదటి పేజీరువాయి

శాతం 20 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే, దాన్ని ఉప ఖనిజంగా కాకుండా బాక్సైట్‌గా (మేజర్ మినరల్) పరిగణించాలని కేంద్రం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో ఏపీలో గనుల లీజుల ప్రక్రియ పూర్తిగా స్తంభించిపోయిందని చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు. కేంద్రం తెచ్చిన కొత్త నిబంధనల వల్ల, మైనర్ మినరల్ కింద ప్రాసెస్ చేస్తున్న 402 గనుల లీజు దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసినట్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. నిలిచిపోయిన వాటిలో 19 లెటర్ ఆఫ్ ఇంటెంట్, 113 ప్రభుత్వ భూములు, 255 అటవీ భూములు, 15 పట్టా భూములకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయని వివరించారు.పాత నిబంధనల ప్రకారమే వందలాది మంది దరఖాస్తుదారులు అప్లికేషన్ ఫీజులు, భూముల కొనుగోళ్లు, అటవీ అనుమతుల కోసం ఇప్పటికే కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. గతంలో మైకా, క్వార్ట్జ్, బారైట్స్ వంటి ఖనిజాలను మైనర్ నుంచి మేజర్ కేటగిరీకి మార్చినప్పుడు కేంద్రం 'సేవింగ్ క్లాజ్' ఇచ్చిందని గుర్తుచేశారు. అదే తరహాలో లాటరైట్ ఖనిజానికి కూడా సేవింగ్ క్లాజ్ వర్తింపజేసి, పెండింగ్‌లో ఉన్న 402 దరఖాస్తులను పాత నిబంధనల ప్రకారమే ప్రాసెస్ చేయడానికి రెండేళ్ల పాటు వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సడలింపు ఇస్తే దరఖాస్తుదారులకు ఆర్థిక నష్టం జరగదని, న్యాయపరమైన వివాదాలు నివారించవచ్చని తెలిపారు. సేవింగ్ క్లాజ్ అమలు చేస్తే సిమెంట్, ఐరన్ ఓర్, రోడ్డు నిర్మాణ పరిశ్రమలకు ముడిసరుకు కొరత లేకుండా ఉపాధి అవకాశాలు నిలబడతాయని చంద్రబాబు తన లేఖలో స్పష్టం చేశారు.

# తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు

మొదటి పేజీరువాయి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే ఇక్కడ సభలు నిర్వహించుకోవాలని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగడాన్ని మేం ఆపడం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజే హైదరాబాద్‌లో సభ పెట్టాలనుకోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 'నవ నిర్మాణ సంకల్ప సభ' నిర్వహించాలని పవన్ కల్యాణ్ మొదట భావించారు. అయితే, శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు భారీ సభకు అనుమతి నిరాకరించారు. దీంతో జనసేనాని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ పరిణామాలపై హుస్నాబాద్‌లో సోమవారం మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఇక్కడి ప్రజల ఆత్మగౌరవాన్ని పవన్ దెబ్బతీశారు. అలాంటి వ్యక్తి, తెలంగాణకు ఎంతో భావోద్వేగమైన ఆవిర్భావ దినోత్సవాన సభ ఎలా పెడతారు?" అని ప్రశ్నించారు. పవన్‌ను 'పెయిడ్ ఆర్టిస్ట్'గా అభివర్ణించిన పొన్నం, ఆయన పర్యటన వెనుక బీజేపీ వంటి ఇతర పార్టీల అజెండా ఏమైనా ఉందా అని అనుమానం వ్యక్తం చేశారు.నాలుగు నెలల క్రితం పవన్ తెలంగాణకు వచ్చినప్పుడు ప్రభుత్వం ఆయనకు ప్రోటోకాల్ ఇచ్చి స్వాగతించిందని గుర్తుచేశారు. ఆయన రాష్ట్రానికి రావడాన్ని ఎవరూ అడ్డుకోరని, కానీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించవద్దని హెచ్చరించారు. దివంగత ప్రజా గాయకుడు గద్దర్‌కు సంబంధించిన వ్యాఖ్యలను కూడా ప్రస్తావిస్తూ పవన్ క్షమాపణ చెప్పాలని పొన్నం డిమాండ్ చేశారు.ఏపీ ప్రజలను తెలంగాణ స్వాగతిస్తుందని మంత్రి అన్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామని, తెలంగాణలో తిరగవచ్చని స్పష్టం చేశారు. తెలంగాణలో ఏపీ ప్రజలకు ఏం పని అని తాము అనడం లేదని వ్యాఖ్యానించారు. కానీ తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతినే చర్యలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. బీజేపీ లేదా బీఆర్ఎస్ నుంచి చిట్టీలు వస్తున్నాయా అని నిలదీశారు.

# సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం

మొదటి పేజీరువాయి

చేశాం : ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు.సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు.

# జనగామలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

## సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. కలెక్టర్ కార్యాలయంలో కార్యక్రమం ముగిసిన తర్వాత జనగామ డిసిసి ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించి, జాతీయ జెండా ఎగురవేశారు, ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఇచ్చినా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పట్టణంలోని 12వ వార్డులో నిర్మించిన మూడు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. 12వ వార్డు వివర్స్ కాలనీకి చెందిన నల్ల లలిత, తులసి సుమలత, బిట్ల అంజమ్మల నూతన ఇందిరమ్మ ఇళ్లలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేకంగా గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ స్వంత ఇంటి కల నెరవేరడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తమ ఇంటికి ప్రజాప్రతినిధి స్వయంగా వచ్చి గృహప్రవేశంలో పాల్గొనడం జీవితాంతం గుర్తుండిపోయే విషయమని అన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని, ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ



అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయం...

**తెలంగాణ రైజింగ్-2047 దృక్పథంతో సమగ్రాభివృద్ధి**

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు**

**తెలంగాణ ఉద్యమ వీరుల త్యాగాలు చిరస్మరణీయం**

**ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం**

**అంగరంగవైభవంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**


**ముఖ్యఅతిథిగా హాజరైన ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఆలేరు శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం, జనగాం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరితో కలిసి ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని, ముందుగా తెలుగు తల్లి విగ్రహానికి పూలు సమర్పించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తరువాత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 13వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా ప్రగతిపై సందేశాన్నిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచస్థాయిలోనూ అగ్రస్థానంలో నిలిపేందుకు తెలంగాణ రైజింగ్ -2047 దృక్పథంతో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరుతున్నాయని తెలిపారు. జనగామ జిల్లా తెలంగాణ ఉద్యమ చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగిన ప్రాంతమని పేర్కొంటూ, వీరనారి చాకలి ఐలమ్మ, సర్వాయి పాపన్న, దొడ్డి కొమురయ్య వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువస్తున్నాయని చెప్పారు. జిల్లాలో అమలవుతున్న మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, భూ-భారతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతు భరోసా, రైతు బీమా, వ్యవసాయ యాంత్రీకరణ, ఇందిరా మహిళా శక్తి, ఆసరా పెన్షన్లు, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, మత్స్య, చేనేత, పంచాయతీరాజ్, మున్సిపల్, నీటి పారుదల, తదితర శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు వేలాది కుటుంబాలకు లబ్ధి చేకూరుస్తున్నాయని వివరించారు. ప్రభుత్వ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం చూపుతున్న నిబద్ధత అభినందనీయమన్నారు. అనంతరం మైత్రేయ కూచిపూడి వారి గణపతి కౌత్వం, కేజీబీవీ లింగాల ఘనపురం వారి జానపద నృత్యం, సాన్ మారియా పాఠశాల వారి భరత వేదమున, కేజీబీవీ నర్మెట్ట వారి అసైదుల్లా హారతి పాటలకు వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన సంప్రదాయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన గేయాలకు కేజీబీవీ విద్యార్థులు చేసిన నర్తనలు వీక్షకులను అలరించాయి. తదనంతరం పలు సంక్షేమ పథకాలకు సంబంధించి బ్యాంకు లింకేజీ కింద చాకలి ఐలమ్మ జిల్లా



సమాఖ్యలో (953) స్వయం సహాయక సంఘాలకు గాను రూ. 71,94,00,000, అలాగే స్త్రీ నిధి రుణాల కింద చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్యలో (191) స్వయం సహాయక సంఘాలకు గాను రూ. 4,90,00,000, అదే విధంగా రబీ, ఖరీఫ్ 2024-25, 2025-26 కు గాను పీపీసీ కింద చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్యలో 12 మండలాల్లోని 332 గ్రామ సంఘాలకు సంబంధించి రూ. 3,21,67,747 చెక్కులను అందజేశారు. ఆ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద (96) మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, అలాగే రెండు పడక గదుల కింద (175) మంది లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వుల పత్రాలను అందించారు. అనంతరం వేసవి శిబిరాల నిర్వహణలో కేజీబీవీ బచ్చన్నపేట, పీఎం శ్రీ జెడ్పీఎస్ఎస్, కేజీబీవీ చౌడారం ఉత్తమ




ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. తదనంతరం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా (62) రైతు సేవా కేంద్రాల శిలాఫలకాన్ని, అలాగే వర్చువల్ విధానంలో ఆవిష్కరించారు. అదే విధంగా భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ (అలింకో) సమగ్ర శిక్ష అధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల (12) పిల్లలకు ఉచిత ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, తహసీల్దార్లు, ప్రజలు, విద్యార్థులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 4 నుంచి గ్రామ సభలు.. అధికారులందరూ హాజరు కావాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో రాష్ట్రంలోని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీ వార్డులలో సభలు నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి డిజిపి సివి ఆనంద్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సభలలో ఓటరు నమోదు సవరణ




కార్యక్రమం వివరించడం, పర్యావరణ అటవీ అంశాలపై చర్చ, యాసంగి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయడం, ఖరీఫ్ సీజన్‌కు విత్తనాలు-ఎరువులు సిద్ధం చేయడం వంటి అంశాలు చేర్చాలని సూచించారు. మహిళా రక్షణ, మాదకద్రవ్యాల నివారణ, రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యం, వరద నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 335 గ్రామపంచాయతీలు, 2 మున్సిపాలిటీలలో సభలు నిర్వహించేందుకు కలెక్టర్ కె.హరిత అధికారులను అప్రమత్తం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ నితికా పంత్, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులు మాస్టర్ మైండ్స్ ఆన్లైన్ తరగతులు వినియోగించుకోవాలి


**జిల్లా కలెక్టర్ కె.హరిత**
**జూన్ 11 నుంచి గూగుల్ మీట్ ద్వారా తరగతులు ప్రారంభం**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మాస్టర్ మైండ్స్ గూగుల్ మీట్ ఆన్లైన్ తరగతులను పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కె.హరిత పిలుపునిచ్చారు.
మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో మాస్టర్ మైండ్స్ ప్రచార ప్రతులను ఆవిష్కరించారు. ప్రతిరోజు ఉదయం 4.45 గంటలకు నిర్వహిస్తున్న ఈ ఆన్లైన్ తరగతులు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 11 నుంచి కొత్త బ్యాచ్ ప్రారంభమవుతుందని, జిల్లాలోని పదో తరగతి విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్, ధర్మపురి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాస్థాయిలో మొదటి మూడు స్థానాలలో ఒకటి రాజపేట....


## మండల విద్యాధికారి చందా రమేష్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిది :** విద్యాశాఖ సమాచారం జిల్లా అధికారులకు అందజేయడంతో పాటు, విధుల నిర్వహణలో యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో రాజపేట మండలం మొదటి మూడు స్థానాలలో ఉందని ఎంఈఓ చందా రమేష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సమిష్టి కృషి తోనే ఎస్ఎస్సి ఉత్తమ ఫలితాలు వచ్చాయని 100% విద్యార్థుల హాజరు 100% ఉత్తీర్ణతతో పాటు జిల్లా స్థాయిలో ర్యాంకులు వచ్చినట్లు గుర్తు చేశారు. దిన పత్రికలలో సి.ఆర్.పి.ల పై వచ్చిన వార్తలు నిరాధారమైనవన్నారు. క్రమం తప్పకుండా సీఆర్పీలు పాఠశాలలను సందర్శించి తగిన సమాచారం, రిపోర్టు ను కాంప్లెక్స్ పాఠశాలకు, మండల వనరుల కేంద్రానికి సరైన కాలంలో అందిస్తున్నారని, సమాచార లోపం వల్ల వార్త ప్రచురితం అయ్యిందన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపించే ఏ సమాచారాన్ని అయినా సీఆర్పీ , ఎం.ఐ.ఎస్. కోఆర్డినేటర్ ఎల్.డి.ఎ ల సహాయముతో వెంటనే పంపిస్తూ, జిల్లా కార్యాలయానికి పంపించే సమాచారములో జిల్లాలో మొదటి మూడు స్థానాలలో రాజపేట మండలం ఉంటుందని ఎంఈఓ చందా రమేష్ గుర్తు చేశారు.

# అమరుల త్యాగఫలమే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

## సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం జేతురం తండా గ్రామపంచాయతీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ.. కొన్ని ఏళ్ల నాటి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఎంతోమంది అసువులు బాసిన అమరవీరులకు జోహార్లు తెలియజేస్తూ, వాళ్ల పోరాట ప్రాణ, త్యాగ ఫలితమే నేడు స్వరాష్ట్ర స్వప్నం, పరాయి పాలనలో అభివృద్ధికి నోచుకోని నా తెలంగాణ నీళ్లు, నిధులు, నియామకాలు, నినాదంతో మొదలైన పోరాట ప్రస్థానంలో అమరవీరుల కుటుంబాలను స్మరించుకుంటూ, నేడు దేశంలోనే అభివృద్ధిలో ముందడుగు వేసుకుంటూ వెళ్తున్నటువంటి తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తులో అన్ని వర్గాలకు సమన్యాయాన్ని చేసుకుంటూ ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అహ్మద్, ఉప సర్పంచ్ సక్కుబాయి, వార్డు సభ్యులు బద్రు నాయక్, బద్రి బాయ్, విజయ భాయ్, గ్రామ సిబ్బంది బాలాజీ నాయక్, పద్మ బాయ్, బిచ్చు నాయక్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులను ఘనంగా సన్మానించిన పిచేర్యాగడి పాఠశాల ఉపాధ్యాయులు..



**జహీరాబాద్ హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02:**
సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలంలోని పిచేర్యాగడి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ ,ద్వితీయ తృతీయ మార్కులు సాధించిన తాహేర్ పాష, ఝాన్సీ మేరీ, సనాను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజనీ దేవి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను సన్మానించారు, ఈ సందర్భంగా రజనీ దేవి మాట్లాడుతూ తాహేర్ పాష త్రిబుల్ ఐటీ బాసరల్లో సీటు వచ్చిందని ఇది మా పాఠశాలకు గర్వకారణం అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు త్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థికి నగదు బహుమతి అందజేశారు. గ్రామ సర్పంచ్ అమృతా వీరారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంతో పాటు త్రిబుల్ ఐటీలో సీటు సాధించడం మా ఊరికి గర్వకారణం అని ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గడ్డం చిన్న, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొత్త పింఛన్ల దరఖాస్తుకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల అవసరం లేకుండా చూడాలి

**ప్రభుత్వాన్ని కోరిన కోడిచర్ల తండా వార్డు సభ్యులు బిచ్య నాయక్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, షాద్నగర్ :**
కొత్తగా ఆసరా భద్రతా పింఛన్ల కొరకు దరఖాస్తు చేసుకునే ప్రక్రియను మరింత సరళతరం చేయాలని, అనవసరపు నిబంధనలతో పేదలను ఇబ్బంది పెట్టవద్దని కోడిచర్ల తండా వార్డు సభ్యులు బిచ్య నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దరఖాస్తు సమయంలో కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను అడగడం సమంజసం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బిచ్చనాయక్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డే ప్రామాణికంగా చూడాలని ఒక కుటుంబం పేదరికంలో ఉందో లేదో నిర్ధారించడానికి ప్రభుత్వం జారీ చేసిన తెల్ల రేషన్ కార్డ్ (ఆహార భద్రత కార్డు) కంటే పెద్ద రుజువు మరొకటి లేదని కాబట్టి మళ్లీ ప్రత్యేకంగా కుల ఆదాయ పత్రాల అవసరం లేకుండా చూడాలని అన్నారు. కులంతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్లు అనేవి మానవతా దృక్పథంతో ఇచ్చే సామాజిక భద్రతా పథకాలు కాబట్టి వీటికి కుల ధృవీకరణ పత్రాలతో ముడిపెట్టడం సరికాదని ఈ సందర్భంగా తెలిపారు. 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, నడవలేని దివ్యాంగులు సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగడం నరకప్రాయంగా మారింది. కేవలం ఆధార్ కార్డు (వయస్సు నిర్ధారణకు), తెల్ల రేషన్ కార్డు (పేదరిక నిర్ధారణకు), మరియు బ్యాంక్ పాస్‌బుక్ ఆధారంగానే పింఛన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తెలంగాణ ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సర్పంచ్ స్వప్న రామదాసు నాయక్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, షాద్నగర్ :**
కొత్తూరు మండలం కొడిచర్ల తండా గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సర్పంచ్ స్వప్న రాందాస్ నాయక్ మాట్లాడుతూ... అమరవీరుల త్యాగాల ప్రతిఫలమే తెలంగాణ రాష్ట్ర సాధికారతకు తోడైందని అన్నారు.మరియు రాష్ట్ర ప్రజల సంక్షేమం, విద్య, వైద్యం లాంటి మౌలిక వసతులలో అభివృద్ధి దిశగా రూపకల్పన చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ స్పూర్తిని ప్రతి ఒక్కరు చాటుతూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతి విష్ణునాయక్ వార్డు సభ్యులు బిచ్య నాయక్, సంతోష్ నాయక్, వినోద్ నాయక్,లలిత భాస్కర్ నాయక్, రమేష్ నాయక్, ఆశ వర్కర్ శృతి నాయక్, స్కూల్ ప్రధానఉపాధ్యాయులు హాసిని, శ్రీలత, యశోద, నాయకులు బావోజీ రెడ్యానాయక్, దేవు నాయక్, బాసు నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్




## రేవంత్ రెడ్డి 30 నెలల పాలనలో రాష్ట్రం అధోగతీ.....

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ పాల్గొని పార్టీ జెండా, ఎగురవేశారు. తెలంగాణ గీతాన్ని ఆలపించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ అకుంఠిత దీక్షతో రాష్ట్రానికి స్వాతంత్ర్యం సిద్ధించిదని అన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి ఢిల్లీ మెడలు వంచిన ఉద్యమనేత కేసీఆర్ అని కొనియాడారు. తొలి సీఎం గా రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సంస్కరణలు చరిత్రలో నిలిచిపోయాయని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి 30 నెలల పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకపడిందన్నారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# ధర్మ పరిరక్షణకు కోసం కృషి..!

**డా. సిద్దేశ్వరానందగిరి మహారాజ్**
**విశ్వహిందూ మహా సంఘ్ రాష్ట్ర అధ్యక్షునిగా నియామకం**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, జహీరాబాద్ :**
సనాతన హిందూ ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం దేవాలయాలు, ఆశ్రమాలు, మఠాలు, పీఠాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమన్వయంతో పనిచేస్తామని విశ్వ హిందూ మహాసంఘ్ భారత్ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు, మహామండలేశ్వర్ డా. సిద్దేశ్వరానందగిరి మహారాజ్ తెలిపారు. మఠాధిపతులు, పీఠాధిపతులతో కలిసి ధార్మిక చైతన్యాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం బర్దిపూర్ ఆశ్రమంలో పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సోమేశ్వర శివాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్వ హిందూ మహాసంఘ్ భారత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా డా. సిద్దేశ్వరానందగిరి మహారాజ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయోధ్య నుంచి విచ్చేసిన వేదాంత గోవిందాచార్యులు, ఇతర పీఠాధిపతులతో కలిసి ఆయనను సన్మానించి నియామక పత్రాన్ని ప్రదానం చేశారు. అంతకుముందు ఆశ్రమంలో లక్ష జప యజ్ఞం, రుద్ర యజ్ఞం, మహా మంగళహారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సాధు-సంతుల సమ్మేళనం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి మఠాధిపతులు, పీఠాధిపతులు, సాధు-సంతులు, భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రస్ట్ అధ్యక్షుడు అల్లాడి వీరేశం, ఉత్సవ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ సట్లపల్లి గోవిందు గౌడ్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, షాద్నగర్ :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నందిగామ మండలం తాళ్లగూడ గ్రామపంచాయతీ ప్రజలకు సర్పంచ్ సట్లపల్లి గోవింద్ గౌడ్ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఎన్నో ఉద్యమాలు మరియు అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనలో తెలంగాణ రాష్ట్ర సాధికారతను సాధించిందని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ స్పూర్తిని ప్రతి ఒక్కరూ చాటుతూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరిస్తు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మయ్య, వార్డ్ మెంబర్ కుడుముల ప్రవీణ్ కుమార్ గౌడ్, కాటారం అనూష, కందాడశ్రీశైలం, ఏపూరిలావణ్య, మాజీ వార్డు మెంబర్ కందాడ రాజేందర్ గ్రామ సెక్రెటరీ వెంకయ్య గౌడ్, ఆశా వర్కర్ శిరీష గ్రామ పెద్దలు మల్లేష్ గౌడ్, విక్రాంత్ గౌడ్, రవి కుమార్, ప్రవీణ్, నరసింహ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరించిన వనమా రాఘవ

**తెలంగాణ ఉద్యమంలో భద్రాచలం సబ్ జైల్లో వనమా రాఘవ**



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :
భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పాత పాల్వంచ లో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేంద్రవు పాత పాల్వంచలో జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సుజాతనగర్ వేపలగడ్డలో బిఆర్ఎస్ పార్టీ నూతన దిమ్మ కార్యక్రమంలో పాల్గొని నూతన దిమ్మ ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించిన వనమా రాఘవేంద్రరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలి దశ ఉద్యమానికి కెసిఆర్ పెడికెల్లి బిగించి గులాబీ జెండా ఎత్తారని సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణ మార్చేందుకు కెసిఆర్ తో కలిసి అందరం నడుస్తున్నామని తెలంగాణ ఆకాంక్షను సాకారం చేసేందుకు అనేక పదవులు కేసీఆర్ త్యాగం చేశారని సంపాండ వర్గాలు కేసీఆర్ తో కలిసి నడిచి పోరాటంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తిన ఎగిసిందని గుర్తు చేశారు ఈ సందర్భంగా భద్రాచలం సబ్ జైల్లో ఆరు రోజులు తెలంగాణ ఉద్యమంలో నేను కూడా పాలుపంచుకున్నానని ఈ సందర్భంగా పాత మధుర జ్ఞాపకాలను గుర్తు చేసినారు. ఆనాడు వనమా వెంకటేశ్వరరావు కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచశారని కాంగ్రెస్ ప్రభుత్వ ఎమ్మెల్యేగా ఉంటూ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించడం జరిగిందని తెలంగాణ రావడంలో నేను జైలుకుపోవడం చాలా సంతోషమని వారు అన్నారు. వనమా వెంకటేశ్వరరావు నివాసం నుండి భారీ వాహనాలతో నవభారత్ లో జెండా ఆవిష్కరించి అనంతరం కొత్తగూడెం మీదుగా సుజాతనగర్ మండలం వేపలగడ్డలో బిఆర్ఎస్ పార్టీ జెండా ప్రారంభించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు సర్పంచులు ఉపసర్పంచ్ వనమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి పట్టణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ నూతన భవన నిర్మాణానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తంగాళ్ల పల్లి శ్రీవాణి రవికుమార్ భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...సొంత భవనంతో సేవా కార్యక్రమాలు మరింత విస్తృతమవుతాయని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. రెడ్ క్రాస్ సంస్థకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగాళ్ళ పల్లి రవికుమార్, రాష్ట్ర పీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మక్తగూడ గ్రామంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, షాద్నగర్ :**
కొత్తూరు మండలం మక్తగూడ గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సర్పంచ్ బొకుల శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ బొకుల శ్రీరాములు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల దశాబ్ద కాలాల కల సాకారమైన చారిత్రాత్మక రోజూ అని, తెలంగాణ ప్రజల మరియు ఉద్యమకారుల పాత్ర రాష్ట్ర ఆవిర్భావంలో కీలకమైందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని మరియు రాష్ట్రానికి పట్టుకొమ్మలు అయినటువంటి గ్రామాల అభివృద్ధికి ప్రజలందరూ తోడ్పాటు పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు గౌడ్ పంచాయతీ సెక్రెటరీ రవనీల, వార్డ్ మెంబర్లు రజిత శీను, లావణ్య, రాజు, అంజయ్య, శ్రీశైలం, రమేష్, కృష్ణ స్కూల్ టీచర్లు సత్యం, మేరీ ప్రసన్న మరియు ఆశ వర్కర్ జయమ్మ గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలు సాకారమైన రోజు

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02:**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని... పటాన్చెరు డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి సమీపంలో గల తెలంగాణ అమరవీరుల స్తూపానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం చేపట్టి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలు సాకారం చేశారని అన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు పటాన్చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమ రంగాలలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయ జండా ఆవిష్కరించిన ప్రధానోపాధ్యాయురాలు సుచరిత

**- పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం**

**- బడిబాట వల్ల కలిగే ప్రయోజనాలను వివరించిన ప్రధానోపాధ్యాయురాలు**




**జహీరాబాద్, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02:** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల బిలాల్ పూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉదయం 9 గంటలకు జాతీయ జెండాను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇటీవల విలువడ్డ పదితరగతి ఫలితాల్లో 500 పైన మార్కులు సాధించిన 8, మంది విద్యార్థులకు శాలువా, పూలమాలతో ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలో జరిగే గ్రామ సభకు హాజరై బడిబాట గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వర్ణకళ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఫాతిమ, గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు

# కోహిర్ మున్సిపాలిటీలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం.....!

**- జాతీయ జండా ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్**

**- కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాల్గొన్నారు**




**జహీరాబాద్, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కోహిర్ పట్టణంలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ ఎం.అశోక్ పాల్గొని ఘనంగా జాతీయ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు, ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. తెలంగాణ ఆవిర్భావం కేవలం పరిపాలనా విభజన మాత్రమే కాకుండా, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్, తహసీల్దార్ సుప్రియ, వైస్ చైర్మన్ ఎండీ. హన్నాన్ జావీద్, మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పదోతరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనసన్మానం....!

**- విద్యార్థులకు ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయ బృందం**




**జహీరాబాద్ హైదరాబాద్ పల్స్ న్యూస్ జూన్ 02:** కోహిర్ మండలంలోని గురుజువాడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలలో 2025-26 సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం బోధనేతర సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినవారిలో యం.గీతాంజలి 543, టి.అంకిత 533, సుమయ్య 516ఉర్దూ మీడియం,సుహాన 508 ఉర్దూ మీడియం ఈ విద్యార్థులు పదోతరగతిలో అత్యుత్యమ మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆకుల ప్రభు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ అనిత, ఉపాధ్యాయులు సీనియర్ ఉపాధ్యాయులు జిన్ రాజ్, జి. భాగ్యలక్ష్మి, మహమూద్ అలీ, జకి అన్వర్ అహ్మద్ ఖాన్, ఐశ్వర్య, శ్వేత మాల, మల్లికార్జున్, సీతా జైపాల్, సిహెచ్ విఠల్, మహబూబ్ అలీ , ఆస్మా నౌసిన్, నాజ్మిన్ అక్తర్, రాజు, సిఆర్పి యాదయ్య, బోధనేతర సిబ్బంది నసీరుద్దీన్ , జ్యోతి , వసీముద్దున్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆకుల ప్రభు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలని తెలిపారు. గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్స వేడుకల్లో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట, ఆలేరు పట్టణాలలో ఘనంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో, ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీర్ల ఐలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.... ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ప్రతి తెలంగాణ పౌరుడికి గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత, పేద ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్ర చిరస్మరణీయం....

**బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాడి కోట్లాది ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సేవలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాయకత్వం వహించిన మహోన్నత నాయకుడు కేసీఆర్ నని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సాగునీరు, వ్యవసాయం, సంక్షేమం, విద్య, వైద్యం తదితర రంగాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చిరస్మరణీయమని తెలిపారు. అలాగే ఆలేర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నాయకత్వం పార్టీ శ్రేణులకు స్ఫూర్తిదాయకమని సుధీర్ కుమార్ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆమె ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఆయన, తెలంగాణ ప్రజల ఆశయాల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజని బాల్ రాజ్, ఉదరి రాములు, బండి శ్రీనివాస్ ఇంజరాజు,



కొండ చంద్రారెడ్డి, అంజద్,గోపు మహేందర్ రెడ్డి, ముద్దెపాక లక్ష్మయ్య, ముద్దేపాక నరసయ్య,బొప్పాపురం వెంకటేష్, ముద్దేపాక నరేందర్, మక్బూల్, బొడ్డు మహేందర్, పిల్లిట్ల శేషాద్రి, కుండే మల్లేష్, ఆలేటి నరసయ్య, అల్వాల శాంతి కుమార్, ఆలేటి కర్ణాకర్, బోగారం మురళి, మైల శ్రావణ్ కుమార్, గంగాధరి ఉప్పలయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శిని ఘనంగా సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామానికి నూతన గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన గ్యార విజయకుమార్ ని సాయిగూడెం బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శక పరిపాలన అందించాలని, గ్రామాభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కార్యదర్శి నాయకత్వంలో గ్రామంలో పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత వేగం పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన కార్యదర్శి గ్యార విజయకుమార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు కృషి చేస్తానని, గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజని బాల్‌రాజ్, ఉదరి రాములు, బండి శ్రీనివాస్ ఇంజరాజు, కొండ చంద్రారెడ్డి, అంజద్, గోపు మహేందర్‌రెడ్డి, ముద్దేపాక లక్ష్మయ్య, ముద్దేపాక నరసయ్య, బొప్పాపురం వెంకటేష్, ముద్దేపాక నరేందర్, మక్బూల్, బొడ్డు మహేందర్, పిల్లిట్ల శేషాద్రి, కుండే మల్లేష్, ఆలేటి నరసయ్య, అల్వాల శాంతికుమార్, ఆలేటి కర్ణాకర్, బోగారం మురళి, మైల శ్రావణ్ కుమార్, గంగాధరి ఉప్పలయ్యతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా నూతన కార్యదర్శికి బీఆర్ఎస్ నాయకులు సంపూర్ణ సహకారం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# ఆవిర్భావ వేడుకల్లో అధికార పార్టీపై డీఎస్ విరుచుకుపాటు

**డోర్నకల్ అభివృద్ధి, ఇసుక రవాణా, రాజకీయ భవిష్యత్తుపై ఘాటు వ్యాఖ్యలు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. స్టేషన్ రోడ్డు సమీపంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన అధికార కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, అధికార యంత్రాంగం పనితీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, రైతు సంక్షేమం, సాగునీరు, తాగునీరు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో ప్రస్తుతం కొత్తగా చెప్పుకోదగ్గ అభివృద్ధి కనిపించడం లేదని ఆరోపించిన ఆయన, గతంలో తాను చేపట్టిన అభివృద్ధి పనులే ఇప్పటికీ ప్రజలకు కనిపిస్తున్నాయని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇసుక అక్రమ రవాణాపై స్పందిస్తూ మరిపెడ, నర్సింహులపేట, చిన్నగూడూరు ప్రాంతాల్లో భారీ ఎత్తున ఇసుక తరలింపు జరుగుతోందని ఆరోపించారు. గతంలో తనపై ఆరోపణలు చేసినవారు ప్రస్తుతం జరుగుతున్న



పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అక్రమాలపై ప్రభుత్వం, అధికారులు కళ్లు మూసుకుని కూర్చున్నారని విమర్శించారు. రాజకీయంగా తనను బలహీనపరచేందుకు ఫేక్ సర్వేలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించిన డీఎస్ రెడ్యానాయక్, ప్రజల విశ్వాసాన్ని ఎలాంటి సర్వేలు మార్చలేవన్నారు. డోర్నకల్ ప్రజలు తనకు అండగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తాననే పూర్తి నమ్మకం ఉందని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు వేగంగా మారుతున్నాయని, ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి పెరుగుతోందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడుతుందని, తెలంగాణ రాజకీయాల్లో మళ్లీ కీలక పాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోనే ఉండాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, మాజీ ఎంపీపీ బాలు నాయక్, సొసైటీ చేర్మన్, చే రెడ్డి బిక్షం రెడ్డి, పాండు నాయక్, శరత్ ,చిలుకోడు గ్రామ సర్పంచ్ రాయల వెంకటేశ్వరావు, ఉప సర్పంచ్ రామనబోయిన రాజు, బూరుగుపాడు సర్పంచ్ వీరభద్రం, ఉప సర్పంచ్ ఉపేందర్, మధు, గౌస్, చంటి, కాడెం బాబు, కాడెం ప్రశాంత్, కొర్ని సంతోష్, బోయినపల్లి వెంకన్న, మన్మధరావు, తదితరులు పాల్గొన్నారు.

# కోట్లాది ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన ఘనుడు కేసీఆర్

**ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్ర కీలకం....**
**బీఆర్ఎస్ నాయకులు కర్రె చంద్రశేఖర్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ మరియు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ అమరవీరులకు జోహార్ లు అర్పించే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మల్లాపురం గ్రామ శాఖ అధ్యక్షులు గౌడ శ్రీశైలం వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాడి కోట్లాది ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సేవలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాయకత్వం వహించిన మహోన్నత నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సాగునీరు, వ్యవసాయం, సంక్షేమం, విద్య, వైద్యం తదితర రంగాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చిరస్మరణీయమని తెలిపారు. అలాగే ఆలేరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, యాదగిరిగుట్ట మండలం అధ్యక్షుడు కర్రె వెంకటయ్య నాయకత్వం పార్టీ శ్రేణులకు స్ఫూర్తిదాయకమని కర్రె చంద్రశేఖర్ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఆయన, తెలంగాణ ప్రజల ఆశయాల



సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కారింగుల కిష్టయ్య, శిఖ నర్సింహులు, బిఆర్ఎస్వి అధ్యక్షులు మోటేశేఖర్, బరిగే రాజు, పుచ్చుల నర్సింహులు, ఓరుగంటి శ్రీధర్, కర్రె మల్లేష్, ఒగ్గు కృష్ణ, గోపి విజయ్, దాసరి మల్లేష్, పెద్దమ్మల బాలయ్య, ఒగ్గు సిద్దయ్య, పెద్దమ్మల సిద్దులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరగూడెంలో సొంతింటి కలలు సాకారం..

**ఆరు ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశాలు**

**హైదరాబాద్ పల్స్, జూ 02, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం సీరోల్ మండలం ఉప్పరగూడెం గ్రామంలో పేద కుటుంబాల సొంతింటి కలలను నిజం చేస్తూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం మరోసారి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపింది. పథకం కింద నిర్మించిన ఆరు ఇందిరమ్మ ఇళ్లకు మంగళవారం ఘనంగా గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మల్లికంటి సురేష్ చేతుల మీదుగా లబ్ధిదారులు తమ కొత్త గృహాల్లోకి ప్రవేశించి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కొత్త ఇళ్ల ముందు సంప్రదాయబద్ధంగా ముగ్గులు వేసి, మామిడి తోరణాలతో అలంకరించి గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొత్త జీవితానికి శ్రీకారం చుట్టారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూసిన కుటుంబాలు తమ కల నెరవేరడంతో ఆనందభాష్పాలు వ్యక్తం చేశాయి. సర్పంచ్ మల్లికంటి సురేష్ మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి సురక్షితమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు. సొంత ఇంటి ద్వారా కుటుంబాలకు భద్రత,



ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, పిల్లల భవిష్యత్తుకు కూడా ఇది బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు. గ్రామంలో ఇంకా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బత్తుల మౌనిక-లక్ష్మణ్, గ్రామ కార్యదర్శి రాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి శ్రీను, ఉపాధ్యక్షులు పెదమామ సాయి, తోట మధు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిత్రం వినయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సేవా కార్యక్రమాలు

**2 వేల మందికి చల్లని మంచినీరు, మజ్జిగ పంపిణీ**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని డోర్నకల్ పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జెండా ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన భారీ సభకు డోర్నకల్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సభకు వచ్చిన ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా డోర్నకల్ పట్టణ బీఆర్ఎస్ యువజన నాయకుడు తాగూర్ గణేష్, బీఆర్ఎస్ నాయకుడు చంటి, యశోధర్ జైన్,ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సభా ప్రాంగణంలో సుమారు 2 వేల మందికి చల్లని మంచినీరు, మజ్జిగ పంపిణీ చేసి తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఎండ తీవ్రత మధ్య గంటల తరబడి సభలో పాల్గొన్న ప్రజలకు ఈ ఏర్పాటు ఎంతో ఉపశమనం కలిగించింది. ప్రతి ఒక్కరికీ తాగునీరు, మజ్జిగ అందేలా స్వచ్ఛందంగా సేవలు అందించిన యువ నాయకుల కృషిని పలువురు అభినందించారు. రాజకీయ కార్యక్రమాలతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, ప్రజా సేవా భావం ప్రతిఫలించాయని నాయకులు పేర్కొన్నారు. సభకు హాజరైన ప్రజలు కూడా నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి సేవా



కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. డోర్నకల్ పట్టణంలో నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, భారీ సభతో పాటు ప్రజలకు అందించిన సేవా కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# మూడు సంవత్సరాలుగా ప్రజలకు నరకయాతన... రహదారి కోసం ఆదివాసుల ఆవేదన

**రూ.2 కోట్ల రోడ్డు నిధులు ఎక్కడ.?**
**వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలి ఆదివాసీ నాయకుడు మెండి భాస్కర్ డిమాండ్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
బూర్గంపహాడ్ మండలం వేపలగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు రహదారి సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం మర్రికుంట నుంచి కొమ్మినేకరిపేట వరకు రహదారి నిర్మాణానికి సుమారు రూ.2 కోట్లు మంజూరైనప్పటికీ, అధికారులు కేవలం గ్రావెల్ వేసి పనులను మధ్యలోనే నిలిపివేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మంజూరైన నిధులు ఏమయ్యాయో, రోడ్డు నిర్మాణం ఎందుకు పూర్తికాలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకుడు మెండి భాస్కర్ మాట్లాడుతూ, వేపలగడ్డ గ్రామపంచాయతీ నూటికి నూరు శాతం ఆదివాసులు నివసించే ప్రాంతమని, స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాలు గడిచినా ఈ ప్రాంత ప్రజలు ఇప్పటికీ కనీస మౌలిక సదుపాయాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి దురదృష్టకరమన్నారు. ప్రభుత్వాలు మారినా, ప్రజాప్రతినిధులు మారినా వేపలగడ్డ ప్రజల కష్టాలు మాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం వచ్చిందంటే గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, విద్యార్థులు, అత్యవసర వైద్య సేవలు అవసరమైన రోగులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్డు సరిగా లేక అంబులెన్స్ సైతం గ్రామానికి చేరుకోవడం కష్టంగా మారిందన్నారు."రూ. 2 కోట్లు మంజూరు చేసిన రహదారి పనులు ఎందుకు పూర్తి కాలేదు? ఆ నిధులు ఎక్కడ ఖర్చయ్యాయి? ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై, ప్రజాప్రతినిధులపై ఉంది" అని మెండి భాస్కర్ ప్రశ్నించారు. అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకునే నాయకులు ముందుగా వేపలగడ్డ గ్రామ పరిస్థితిని పరిశీలించాలని, రోడ్డు వంటి కనీస అవసరాన్ని కూడా తీర్చలేకపోతే ప్రజల వద్దకు ఓట్లు అడగడానికి వచ్చే నైతిక హక్కు లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి మర్రికుంట - కొమ్మినకరిపేట రహదారి పనులపై విచారణ జరిపి, నిలిచిపోయిన పనులను పునఃప్రారంభించి పూర్తి చేయాలని, లేకపోతే గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు."ఆదివాసుల అభివృద్ధి కేవలం మాటల్లో కాదు... చేతల్లో కనిపించాలి. వేపలగడ్డ ప్రజల సహనాన్ని పరీక్షించొద్దు. వెంటనే రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు న్యాయం చేయాలి" అని మెండి భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....

**జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్‌పర్సన్ శ్రీమతి తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భువనగిరి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి నేటికి 12 వసంతాలు పూర్తి చేసుకుందని రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బంగారు తెలంగాణ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవైస్ చిస్తి, గౌరవ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ కె.చంద్ర ప్రకాష్ రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన విద్యాశాఖ అధికారిణిగా బాధ్యతలు స్వీకరించిన డి. వసంతి

**జిల్లా కలెక్టర్ అంకిత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఈవో**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణి గా శ్రీమతి డి. వాసంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా విధులలో చేరిన జిల్లా విద్యా శాఖాధికారిణి వాసంతి ని జిల్లా విద్యాశాఖా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ డీ శంభు ప్రసాద్ కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా జిల్లా కలెక్టర్ కి మొక్కను అందజేశారు. జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ఫలితాల పెంపు, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక కృషి చేస్తానని డి. వాసంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గోపగాని శ్రీధర్ కుటుంబానికి "గౌడ సంఘం" ఆర్థిక సాయం, బియ్యం పంపిణీ...



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : రాజపేట మండలం బొందుగుల గ్రామనికి చెందిన గోపగాని శ్రీధర్ గౌడ్ వడదెబ్బతో మృతి చెందగా వారి కుటుంబానికి మండల గౌడ సంఘం తరపున 5000 ఆర్థిక సాయం అందించగా, రాజపేట గ్రామ ఉపసర్పంచ్ నమిలే కేదారి గౌడ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ గౌడ్, మండల అధ్యక్షుడు పాండవుల లక్ష్మణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ గౌడ్, మండల ఉపాధ్యక్షులు భీమగాని గోపాల్ గౌడ్, కీసర సత్తయ్య గౌడ్, గుండెగాని శ్రీనివాస్, గోపగాని యాదగిరి గౌడ్, బాలయ్య గౌడ్, షాపురం శ్రీశైలం గౌడ్, గ్రామ కేజికేఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బడి బాట కార్యక్రమంపై ఆసిఫాబాద్‌లో అవగాహన సమావేశం

**ఇంటింటికీ వెళ్లి పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని టీచర్ లకు ఆదేశాలు**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పిఎంఆర్‌సిలో మంగళవారం ఆచార్య జయశంకర్ బడి బాట ఈ కార్యక్రమంలో భాగంగా అవగాహన సమావేశం జరిగింది. ఎసిఎంఓ పూర్కా ఉద్దవ్ అధ్వర్యంలో ఆసిఫాబాద్, మొవాడ్ స్కూల్ కాంప్లెక్సుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు గ్రామాలను మ్యాపింగ్ చేసి ఇంటింటికీ వెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలను కూడా నమోదు చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, భోజన సదుపాయం అందుతున్నాయని తల్లిదండ్రులకు వివరించాలని ఉపాధ్యాయులను కోరారు. గిరిజన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్య అందించడం ద్వారా వారి భవిష్యత్తు మెరుగుపడుతుందని పేర్కొన్నారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు కూడ్మేత జంగు, ఎస్‌సిఆర్‌పిలు రాథోడ్ రవీందర్, కూడ్మేత అనంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యను తమ సమస్యగా భావించి... రహదారి గుంతలు పూడ్చి ఆదర్శంగా నిలిచిన యువకులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో యువత చేపట్టిన సేవా కార్యక్రమం గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. గ్రామ ప్రధాన రహదారి కొంతకాలంగా గుంతలతో నిండిపోయి వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తుండటంతో పాటు ప్రమాదాలకు కారణమవుతోంది. ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతుండగా, వర్షాల కారణంగా గుంతలు మరింత లోతుగా మారాయి. ఈ పరిస్థితిని గమనించిన గ్రామ యువకులు సమస్య పరిష్కారానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. మంగళవారం గ్రామంలో సేవా కార్యక్రమం నిర్వహించి రహదారిపై ఉన్న గుంతలను మట్టి, కంకరతో పూడ్చారు. దీంతో ప్రమాదాల ముప్పు కొంతవరకు తగ్గడంతో పాటు ప్రజలకు రాకపోకలు సులభతరమయ్యాయి. గ్రామ ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన యువత, అధికారుల కోసం ఎదురుచూడకుండా తామే చర్యలు చేపట్టడం విశేషం. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చిన యువకుల సేవా తత్వాన్ని గ్రామస్థులు అభినందించారు. తాత్కాలికంగా గుంతలను పూడ్చినప్పటికీ, గ్రామ ప్రధాన రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. యువత చూపిన చొరవ ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

# తెలంగాణ భవన్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం



**హైదరాబాద్, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 03:**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తెలంగాణా భవన్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ తెలంగాణ కళాకారులను గౌరవించి,సన్మానించడం జరిగింది,రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం : మంత్రి తుమ్మల



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో మంగళవారం ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జూలూరుపాడు మండలానికి చెందిన యెల్లంకి కలావతి (జూలూరుపాడు), కేలోత్ బాలూ (సాయిరాం తండా), బడావత్ లలిత (గుండ్లరేవు), చిమట వెంకట నరసమ్మ (సంబునిగూడెం) లకు మంత్రి మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే 478 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.51.06 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. వ్యవసాయ యాంత్రికరణ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలకు రూ.59.53 లక్షల విలువైన ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ విద్యాసంస్థల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కళాప్రదర్శనలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రగతి ప్రదర్శన స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతకుముందు జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో తన క్యాంపు కార్యాలయం, ఐడీఓసీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డిఆర్ఓ పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పనేండు ఏళ్ళు నిండాయి. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు శుభాభినందనలు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను. ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈ రోజు అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతుంది. దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని చెప్పుకునేందుకు గర్వ పడుతున్నాను. ఈ సందర్భంగా అమరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు, స్వరాష్ట్ర సాధన పోరాటంలో పాలుపంచుకున్న చిన్నా పెద్దలందరికీ... పేరు పేరునా ప్రణామాలు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ' ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' పేరిట మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తోంది. గ్రామ, వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి వేగవంతంగా పరిష్కరించడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ 99 రోజుల కాలంలో పెండింగ్ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సేవల సరళీకరణ, ఉపాధి అవకాశాల కల్పన, మహిళల ఆర్థిక సాధికారత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వివిధ అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక స్టాళ్లు, ఎగ్జిబిషన్లు నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. పది వారాల పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు మరింత వేగం తీసుకువచ్చారు. తద్వారా ప్రజాకేంద్రిత పాలనను మరింత బలోపేతం చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశిస్తున్నారుఇందిరమ్మ ఇండ్లు : పేద వాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరులో భాగంగా తొలి విడతగా జిల్లా వ్యాప్తంగా 17 వేల 988 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసాం. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు శ్రీకారం చుట్టాం. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మరొక్కసారి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి . ఈ కార్యక్రమంలో కలెక్టర్ అంకిత్ ఎస్పీ రోహిత్ రాజ్ అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ డిఆర్డిఏ పిడి విద్యా చందన్ జడ్పీ సీఈవో నాగలక్ష్మి బి డబ్ల్యు ఓ స్వర్ణలత లేనినా సంజీవరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ.....

**తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహానేత కేసీఆర్.....**

**మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్.....**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది కోట్లాది మంది ప్రజల కల కాగా, ఆ కలను సాకారం చేసిన ఘనత తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకే దక్కుతుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ కోసం దశాబ్దాల పాటు జరిగిన ఉద్యమానికి కేసీఆర్ నాయకత్వం వహించి, ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా వినిపించారని ఆయన తెలిపారు. అనేక అవమానాలు, అడ్డంకులు, రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొంటూ తెలంగాణ సాధనే లక్ష్యంగా నిరంతరం పోరాడారని పేర్కొన్నారు. ఆయన చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమానికి కీలక మలుపుగా నిలిచిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా బిక్షమయ్యగౌడ్ స్మరించారు. అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, వారి సేవలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువరని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని ఆయన పేర్కొన్నారు. సాగునీరు, తాగునీరు, విద్యుత్, వ్యవసాయం, సంక్షేమం, మౌలిక సదుపాయాల రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. గ్రామీణాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి, సామాజిక భద్రతకు పెద్దపీట వేయడం ద్వారా తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే కాకుండా, రాష్ట్రాన్ని దేశంలోనే ముందంజలో నిలిపేందుకు కేసీఆర్ కృషి చేశారని బిక్షమయ్యగౌడ్ తెలిపారు. తెలంగాణ అంటే త్యాగాల చరిత్ర, పోరాటాల చరిత్ర అని, ఆ చరిత్రలో కేసీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ప్రతి తెలంగాణ పౌరుడు రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను, అమరవీరులను స్మరించుకోవాలని, తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి, స్వీట్లు పంపిణీ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రామ్ రెడ్డి, మేక వెంకటేశ్వర్లు రెడ్డి, జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రాజపేట పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, రామిండ్ల నరేందర్, డీలర్ పోచయ్య, ములుగు సోమలింగం, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, రఘునాథపురం సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్, దగ్గుల విష్ణు, బిక్షపతి, చెల్మిడి వెంకటేష్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మర్ల నాగరాజు తదితరులు ఉన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో డ్రగ్స్ ఫ్యాక్టరీ గుట్టురట్టు.. రూ.6.5 కోట్ల ముడి పదార్థాలు సీజ్


**ఫామ్‌హౌస్‌లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న డ్రగ్స్ తయారీ**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఓ అంతర్రాష్ట్ర డ్రగ్స్ తయారీ కేంద్రాన్ని మహారాష్ట్ర పోలీసులు ఛేధించారు. కోహీర్ పరిధిలోని పీచేర్యాగడి తండాలో ఉన్న 2 ఫామ్‌హౌస్‌లో ఈ డ్రగ్స్ ఫ్యాక్టరీ నడుస్తున్నట్లుగా పోలీసులు గుర్తించారు. పక్కా సమాచారంతో ముంబై నుంచి వచ్చిన ప్రత్యేక పోలీసు బృందం ఈ ఫామ్‌హౌస్‌పై మెరుపు దాడి చేసింది.

**రూ.6.5 కోట్ల విలువైన ముడి పదార్థాలు స్వాధీనం**

పోలీసుల తనిఖీల్లో అక్కడ భారీ ఎత్తున ల్యాబ్ తరహా ఏర్పాట్లు చేసి డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా బయటపడింది. ఈ దాడిలో సుమారు 3 కిలోల ప్రమాదకర 'మెఫెడ్రోన్' డ్రగ్స్‌తో పాటు, దాని తయారీకి ఉపయోగించే భారీ పరిమాణంలో ముడిపదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన ఈ ముడిపదార్థాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో సుమారు రూ.6.5 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. డ్రగ్స్ తయారీకి కావాల్సిన ముడి పదార్థాలను ఈ ముఠా ముంబై నుంచి రహస్యంగా తరలించినట్లుగా ప్రాథమిక విచారణలో తేలింది. పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేందుకు హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న సంగారెడ్డి గ్రామీణ ప్రాంతంలోని ఫామ్‌హౌస్‌ను నిందితులు సేఫ్ ప్లేస్‌గా ఎంచుకున్నారు. ఇక్కడే ల్యాబ్ ఏర్పాటు చేసి డ్రగ్స్ తయారు చేస్తూ.. వాటిని తిరిగి ముంబైతో పాటు దేశంలోని ఇతర ప్రధాన నగరాలకు సరఫరా చేస్తున్నట్లుగా సమాచారం. ఈ మేరకు ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ తయారు చేస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన ముగ్గురు నిందితులను మహారాష్ట్ర పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం, పట్టుబడిన డ్రగ్స్, ముడి పదార్థాలను కూడా సీజ్ చేశారు.



## తెలంగాణ స్ఫూర్తిని చాటిన జోగ్యతండా..

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జోగ్యతండా గ్రామపంచాయతీలో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ డాక్టర్ చందావత్ రమేష్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాలు, పోరాటాలు, అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఉద్యమ స్ఫూర్తితోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని సర్పంచ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ సహకారంతో గ్రామంలోని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు. మహిళలు, రైతులు, యువత, పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని, గ్రామ ప్రజల సహకారంతో జోగ్యతండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని వెల్లడించారు. ఉపసర్పంచ్ సూర్య నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని పాలన సాగిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శివరామ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు చివరి అర్హ లబ్ధిదారుని వరకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,



యువజన ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# హుగ్గెల్లిలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- విద్యార్థులకు సన్మానం, హెల్మెట్ల పంపిణీ చేసిన సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ రూరల్ ఎస్ఐ కాశీనాథ్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, జహీరాబాద్ :**
జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ముందుగా సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ వేడుకల సందర్భంగా సమాజానికి ఉపయోగపడేలా ఒక ఆదర్శవంతమైన కార్యక్రమాన్ని చేపట్టారు. ద్విచక్ర వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, జహీరాబాద్ రూరల్ ఎస్ఐ కాశీనాథ్‌తో కలిసి సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాశీనాథ్ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తద్వారా ప్రాణాపాయం నుంచి రక్షించుకోవచ్చని అవగాహన కల్పించారు. అనంతరం ఇటీవల వెలువడిన 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు గ్రామ విద్యార్థులను గ్రామ సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి గారి చేతుల మీదుగా విద్యార్థులకు శాలువాలు కప్పి అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు చదివి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను సర్పంచ్ లాంచనంగా ప్రారంభించారు. ఈ



సందర్భంగా సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పేదల ప్రజల జీవితాల్లో వెలుగును నింపేందుకే ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలలు నెరవేర్చిందని ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌సెప్టర్ వాహనాలను ప్రారంభించిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ

**ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా తక్షణ స్పందించడానికి 24ఐ7 అందుబాటులో ఉంటుంది**

**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుమానాస్పద పరిస్థితులను వీడియో రికార్డు చేయగల సామర్థ్యం కలిగి ఉంది**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం రోజు సంగారెడ్డి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో పోలీసు ఇంటర్‌సెప్టర్ వాహనాన్ని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మాత్యులు సి. దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వాహనం పనితీరును వివరించగా, ఎస్.ఎస్.ఎస్.సి మేనేజ్‌మెంట్‌ను వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, ఎస్.ఎస్.ఎస్.సి (సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్) ఆధ్వర్యంలో గౌరవ వైద్య, ఆరోగ్య శాఖ మాత్యులు సి.దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా పోలీసు




ఇంటర్‌సెప్టర్ వాహనాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ వాహనం రాత్రి గస్తీ నిర్వహించడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుమానాస్పద పరిస్థితులను వీడియో రికార్డు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. హైవేలపై వాహనాల వేగాన్ని గుర్తించి, ఫోటోలు క్యాప్చర్ చేస్తుందని తద్వారా పరిమితికి మించిన వేగంతో వెళుతున్న వాహనాలకు ఫైన్ విధించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు 24ఐ7 అందుబాటులో ఉంటుందని, ఈ వాహనంలో ఆయుధ సిబ్బందితో పాటు ట్రాఫిక్ సిబ్బంది కూడా విధులు నిర్వహిస్తూ, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా తక్షణ స్పందన అందించే విధంగా ఉంటుందని ఎస్పీ వివరించారు. సంగారెడ్డి జిల్లా ప్రజలు, పరిశ్రమల భద్రత, ట్రాఫిక్ సమస్యల నియంత్రణకు ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.ఎస్.సి (సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్) ద్వారా జిల్లాకు విశేష ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ ఈ సంవత్సరం ఫిబ్రవరిలో "షీ-షట్లర్" పేరుతో ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లా ప్రజల శ్రేయస్సు కోసం జిల్లా పోలీసు శాఖ, ఎస్.ఎస్.ఎస్.సి ఆధ్వర్యంలో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఎస్.ఎస్.ఎస్.సి జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, ట్రెజరర్ రమణారెడ్డి, ఎస్.ఎస్.ఎస్.సి మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల పోరాటం, ఆత్మత్యాగల

# ఫలితంగా సాధించుకున్నదే తెలంగాణ రాష్ట్రం

**సంగారెడ్డి జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం నందు ఉదయం 07:20 నిమిషాలకు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించి 12 వసంతాలు పూర్తి చేసుకొని, నవశకానికి నాంది పలుకతూ 13 వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహనీయుల ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పౌరులుగా, తెలంగాణ బిడ్డలుగా మనవంతు కృషి చేయవలసిందిగా సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలన సౌలభ్యం కొరకు కొత్త జిల్లాలు ఏర్పడి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నా భాద్యత అని ప్రతి ఒక్క పోలీసు అధికారి, యువత భావించాలన్నారు. ఎందరో అమరుల ఆత్మ బలిదానాలు, మహనీయుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం అని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉండి, రాష్ట్ర అభివృద్ధి, మహనీయుల ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర పౌరులుగా, తెలంగాణ బిడ్డలుగా మనవంతు కృషి చేయవలసిందిగా సూచించారు. సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ తరపున మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, పోక్సో




అత్యాచార కేసుల గురించి జిల్లా ప్రజలను కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరుగుతుంది. అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ చైతన్య రెడ్డి, డిఎస్పి సత్యయ్య గౌడ్, ఎ.ఆర్. డిఎస్పి నరేందర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఐ. టి. సెల్ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్.ఐ.లు సురేష్, డానియెల్, శ్రీనివాస్ రావ్, డి.పి.ఓ సూపర్డెంట్ మోహనప్ప, అశోక్, మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వడ్లు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**బాకీ ఉన్న రైతు బంధు విడుదల చేయాలని డిమాండ్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
రాజపేట మండలం బొందుగుల గ్రామంలో మంగళవారం రోజు పర్యటించి వడ్లు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరగా వడ్లు కొనుగోలు చేయాలని అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం వల్ల రైతులు నష్టపోతున్నారన్నరు సకాలంలో చెల్లింపులు, ధాన్యం లిఫ్టింగ్ చేసిన వెంటనే ఆలస్యం లేకుండా వారం రోజుల్లోగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. కనీసం ఈ పరిస్థితుల్లో కష్టాల్లో ఉన్న రైతులను చూసైనా బాకీ ఉన్న రైతు బంధు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వీరారెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, జూన్ 02, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సుచిత్ర సర్కిల్‌లో బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా, బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నో త్యాగాలు, పోరాటాలు, అమర వీరుల బలిదానాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిన మహోన్నత తెలంగాణ ఉద్యమం కోట్లాది ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమని, ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చేరవేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషన్ రావు, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్, సమ్మయ్య, గోవర్ధన్ రెడ్డి, కుమార్, రామచంద్ర రెడ్డి, మధుకృష్ణ, కుంట వేణు, చంద్రశేఖర్ రెడ్డి, వీరంశెట్టి, శంకర్, రమణ రావు, మహిళా నాయకురాలు పద్మ, ఇందిర రెడ్డి పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నమ్మిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్ బహిరంగ సభలో ఆదివాసీ ఎమ్మెల్యేను అవమానించారు

**బీఆర్ఎస్ మండిపాటు**

**సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 02, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్‌లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. కాగజ్‌నగర్‌లో జరిగిన ప్రభుత్వ సభలో స్థానిక ఆదివాసీ ఎమ్మెల్యే కోవ లక్ష్మికి మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడంపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వ కార్యక్రమాన్ని కాంగ్రెస్ రాజకీయ సభగా మార్చి, ప్రజలు ఎన్నుకున్న ఆదివాసీ మహిళా ప్రజాప్రతినిధిని వేదికపై అవమానించడం దుర్మార్గమని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. హామీల విషయంలో ప్రశ్నలు వస్తాయనే భయంతోనే ఎమ్మెల్యేకు అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. మహిళలకు నెలకు 2500, రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, నిరుద్యోగ భృతి సహా ఎన్నికల హామీలేవీ అమలు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీలను మోసం చేసిందని దుయ్యబట్టారు. ఎమ్మెల్యేను అవమానించడమంటే మొత్తం ఆదివాసీ సమాజాన్ని అవమానించడమేనని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఆదివాసీ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు లాల, మాజీ గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు, ఆత్రం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.